రెండో ప్రపంచ యుద్ధం వరకూ ప్రపంచం

1. మార్కు ప్రశ్నలు

1. ఫాసిజమ్ అనే పదం ఏ పదం నుంచి పుట్టింది? ఆ పదానికి అర్థం ఏమిటి?

జ।। ఫాసిజం అనే పదం 'ఫాసియో' అనే రోమన్ పదం నుంచి పుట్టింది. ఆ పదానికి అర్థం కడ్డీలకట్ట (లేదా) కట్టె మోపు.

2. ఫాసిజం సిద్ధాంతాలు రెండింటిని తెల్పండి?

జ।। – ఫాసిజం ప్రజాస్వామ్యాన్ని, సామ్యవాదాన్ని, ఉదారవాదాన్ని వ్యతిరేకిస్తుంది.
– ఫాసిజానికి శాంతి పట్ల విశ్వాసం లేదు. 'స్త్రీలకు ప్రసవం ఎలాగో దేశానికి యుద్ధం అలాగే' అని వీరు పేర్కొన్నారు.

3. S. W. A. P. O ను విస్తరించండి?

జ।। సౌత్ వెస్ట్ ఆఫ్రికన్ పీపుల్స్ ఆర్గనైజేషన్

4. మాజీ సంస్కరణలు అంటే ఏమిటి? (లేదా) మాజీ పునరుద్ధరణం అంటే ఏమిటి?

జ।। 1868 తర్వాత జపాన్‌లో భూస్వామ్య విధానం రద్దయింది. భూస్వామ్య ప్రభుత్వాన్ని నియంత్రించే షోగునెటో రద్దయింది. జపాన్ చక్రవర్తి అధికారాలు పునరుద్ధరించబడ్డాయి.

5. 'అపార్థీడ్' అంటే ఏమిటి?

జ।। దక్షిణాఫ్రికాలో అనుసరించిన జాతి వివక్ష విధానం.

6. దక్షిణాఫ్రికాలో జాతి వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని సాగించిన నాయకుడు ఎవరు?

జ।। నెల్సన్ మండేలా.

2. మార్కుల ప్రశ్నలు

1. మార్షల్ ప్రణాళికను గురించి రాయండి?

జ।। – కమ్యూనిజం వ్యాప్తిని నిరోధించడానికి అమెరికా విదేశాంగ మంత్రి జార్జి మార్షల్ 1947 జూన్ 5వ తేదిన ఓ పథకాన్ని ప్రకటించాడు. దీన్నే మార్షల్ ప్రణాళిక అంటారు.
– ఈ పథకాన్ని అనుసరించి అమెరికా 11బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని అందించి ఐరోపా రాజ్యాల్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడింది.
– ఐరోపాలో కమ్యూనిజం వ్యాప్తిని అమెరికా నిరోధించగలిగింది.
– ఐరోపా రాజ్యాలని తమ స్వాతంత్ర్యంలో మనుగడ సాధించగలిగేటట్లు చేసింది.
– కమ్యూనిస్ట్ రాజ్యలైన తూర్పుయూరప్ దేశాల్ని ఈ పథకంలో చేరకుండా రష్యా నిరోధించింది. రష్యా ఎన్ని అవరోధాలు కల్పించినప్పటికీ ఈ పథకం విజయవంతమైనది.

2. దక్షిణాఫ్రికాలో జాతి వివక్షతను గురించి (అపార్థీడ్) రాయండి?

జ. – దక్షిణాఫ్రికాలో శ్వేతజాతి, శ్వేతేతర జాతులు అని జాతి వివక్ష విధానం ఉండేది.
– సామూదాయిక ప్రాంత చట్టం ప్రకారం ప్రజలను తెల్లవారు, స్వదేశీయులు, నల్లవారు అని మూడు వర్గాలుగా విభజించింది.
– 1951లో ఓటర్ల లిస్టులు కూడా తెల్లవారికి ఒకటి, నల్లవారికి మరోటి తయారయ్యాయి.
– నల్లవారు తమ అభ్యర్థికే ఓటు వేయవచ్చు గాని తెల్లవారికి ఓటు వేయరాదు.
– 1960లో తెల్లవారి ప్రభుత్వం చేసిన ''పాస్‌లం'' చట్టం ప్రకారం ప్రతి ఆఫ్రికన్ ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు తప్పనిసారిగి తనతో గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి.
– వీటికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగాయి. U.N.O, కామన్‌వెల్త్ అపార్థీడ్‌ను ఖండించాయి. 1994లో నెల్సన్ మండేలా కృషితో దీనిని రద్దు చేయడం జరిగింది.

3. రెండో ప్రపంచయుద్ధానికి కారణాలు ఏవి?

జ. రెండో ప్రపంచయుద్ధానికి కారణాలు
– వర్సైయిల్స్ సంధిలోని అవమానకర షరతులు
– దురాక్రమణ పూరిత జాతీయవాదం
– వివిధ దేశాల మధ్య సిద్ధాంతపర భేదాలు
– పెరుగిన సామ్రాజ్యవాదం
– సైనిక సన్నాహాలు
– నానాజాతి సమితి వైఫల్యం
– పోలండ్‌పై హిట్లర్ దాడి.

4 మార్కుల ప్రశ్నలు

1. రెండో ప్రపంచ యుద్ధానికి కారణాలు ఏవి?

జ. రెండో ప్రపంచ యుద్ధానికి కారణాలు
– **వెర్సైల్స్ సంధిలోని అవమానకరమైన షరతులు:** ఈ సంధిలోని షరతులు జర్మనీ, ఇటలీ మనోభావాల్ని దెబ్బ తీశాయి. వారు ప్రతీకారానికై ఎదురుచూడసాగారు.
– **దురాక్రమణ పూర్వకమైన, జాతీయవాదపరమైన ఆంక్షలు:** వెర్సైల్స్ సంధిలోని షరతులు జర్మనీ, ఇటలీల్లో తీవ్ర జాతీయ భావాన్ని రెచ్చగొట్టాయి. హిట్లర్, ముస్సోలిని వంటి నియంతలు జాతి పరమైన భావాలను రెచ్చగొట్టారు.
– **సిద్ధాంతపరమైన విభేదాలు:** మొదటి ప్రపంచ యుద్ధానంతరం ప్రజాస్వామ్యాలకు, నియంతృత్వాలకు మధ్య సైద్ధాంతిక విభేదాలు తలెత్తాయి. వీటి మధ్య ఘర్షణలు యుద్ధానికి

దారితీసాయి.

- **పెరిగిన సామ్రాజ్యవాదం:** జర్మనీ, ఇటలీ, ఇతర రాజ్యాలు అనుసరించిన సామ్రాజ్యవాద విస్తరణ విధానాలు పరిస్థితిని మరింత క్షీణింపజేశాయి.
- **సైనిక సన్నాహాలు:** పెరుగుతున్న జర్మనీ సైనిక శక్తిని గ్రహించిన ఇతర ఐరోపా రాజ్యాల మధ్య ఆయుధాల కోసం పోటీ ఉద్రిక్తల్ని పెంచింది.
- **నానాజాతి సమితి వైఫల్యం:** వివిధ దేశాలు అవలంబిస్తున్న దుందుడుకు విధానాల్ని నానాజాతి సమితి నిరోధించలేక పోవటంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా తయారైంది.
- **తక్షణ కారణం:** ఇటువంటి పరిస్థితుల్లో పోలెండ్‌పై హిట్లర్ దురాక్రమణతో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది.

2. రెండవ ప్రపంచ యుద్ధ ఫలితాలని రాయండి?

జ॥ రెండవ ప్రపంచ యుద్ధ ఫలితాలు:

- ఈ యుద్ధం వల్ల సుమారు కోటి మందికి పైగా మరణించారు. కోట్ల మంది జాడలేకుండా పోయారు.
- ఈ యుద్ధం వల్ల బ్రిటన్, ఫ్రాన్స్‌ల ప్రాబల్యం తగ్గింది. రష్యా అగ్ర రాజ్యంగా తయారైంది.
- జర్మనీ రెండు భాగాలుగా విభజన చెందింది.
- ఇటలీ సైనిక శక్తి, నౌకా, విమాన బలగాలు తగ్గింపబడ్డాయి.
- బ్రిటన్, ఫ్రాన్స్‌లు తమ ప్రాబల్యాన్ని కోల్పోవడంతో ఆసియా, ఆఫ్రికా దేశాల్లోని వలస రాజ్యాలు స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొన్నాయి.
- నార్వే, డెన్మార్క్, నెదర్లాండ్స్, బెల్జియంల్లో తిరిగి ప్రజాస్వామ్య రాజ్యాలు ఏర్పడ్డాయి.
- జెకోస్లేవియాలో కమ్యూనిస్ట్ ప్రభుత్వం ఏర్పడింది.
- రెండవ ప్రపంచ యుద్ధం వల్ల సంభవించిన విధ్వంసం శాంతి స్థాపనకు ఉన్న ఆవశ్యకతను చాటి చెప్పింది. ఫలితంగా U.N.O ఆవిర్భవించింది.
- అన్ని రంగాల్లోను శాస్త్రీయ ప్రగతి త్వరిత గతిన సాగింది.
- నాజీయిజం, ఫాసిజంలు తమ ప్రాభవాన్ని కోల్పోయాయి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. ఫాసిస్ట్ పార్టీని స్థాపించినది

ఎ) ముస్సోలినీ　　బి) హిట్లర్　　సి) చర్చిల్　　డి) రూజ్ వెల్ట్

2. ఉత్తర రొడిషియా ప్రస్తుత పేరు

ఎ) జాంబియా　　బి) జింబాబ్వే　　సి) ఇటలీ　　డి) నమీబియా

3. అక్ష (కేంద్ర) రాజ్యాల్లో లేనిది

ఎ) రష్యా బి) ఇటలీ సి) జర్మనీ డి) జపాన్

4. దక్షిణ రొడీషియా ప్రస్తుత పేరు

ఎ) జాంబియా బి) జింబాబ్వే సి) ఇటలీ డి) కాంగో

5. బ్రెజిల్‌కు స్వాతంత్ర్యం సంపాదించింది

ఎ) రూజ్‌వెల్ట్ బి) స్టాలిన్ సి) డాన్‌పెడ్రో డి) సిసిల్ రోడ్స్

6. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఏర్పడిన సం॥

ఎ) 1930-31 బి) 1928-29 సి) 1934-35 డి) 1929-30

7. నాజీపార్టీ స్థాపకుడు

ఎ) ముస్సోలినీ బి) రూజ్‌వెల్ట్ సి) హిట్లర్ డి) స్టాలిన్

8. 14 శాంతి సూత్రాలని ప్రతిపాదించిన అమెరికా అధ్యక్షుడు

ఎ) హార్డింగ్ బి) రూజ్‌వెల్ట్ సి) చర్చిల్ డి) విల్సన్

9. 'ఇల్ పాపోలో ది ఇటాలియా' పత్రిక సంపాదకుడు

ఎ) హిట్లర్ బి) స్టాలిన్ సి) ముస్సోలినీ డి) లెనిన్

10. 16వ శతాబ్దంలోని లాటిన్ అమెరికాలో రిపబ్లిక్‌ల సంఖ్య

ఎ) 62 బి) 26 సి) 28 డి) 32

జవాబులు

1. ఎ 2. ఎ 3. ఎ 4. బి 5. డి 6. డి 7. సి 8. డి 9. సి 10. బి

ఖాళీలను పూరింపుము

1. ఫాసిస్టుల యూనిఫాం .....
2. ..... తత్వవేత్త వల్ల హిట్లర్ ఆకర్షితుడయ్యాడు.
3. 'మెయిన్ కాంఫ్' (నాపోరాటం) గ్రంథకర్త .....
4. 'నాజీయిజం' కి బైబిల్/వేదం వంటిది .....
5. జర్మన్ పార్లమెంట్ దిగువసభ పేరు .....
6. ల్యాండ్ – లీజ్ బిల్లు ద్వారా అమెరికా ..... కు సహాయం చేసింది.
7. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైన సం॥ .....
8. నైఋతి ఆఫ్రికా ప్రస్తుత పేరు .....
9. రాబర్ట్ ముగాబే 1980లో ..... దేశానికి మొదటి అధ్యక్షుడు.
10. 'స్త్రీలకు ప్రసవం ఎలాగో దేశానికి యుద్ధం అలాగే' అని అన్నది. .....

11. ఫాసిజం అనే పదం ..... అనే రోమన్ పదం నుంచి పుట్టింది. దీనికి అర్థం .....
12. విశాలమైన రంగస్థలం మీద త్వరలో ప్రదర్శించబోతున్న గొప్ప నాటకానికి డ్రస్ రిహార్సల్ .....
13. రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం .....
14. జపాన్ చక్రవర్తి అధికార పునరుద్ధరణ .....
15. 1924 సం॥లో లెనిన్ స్థానంలో అధికారంలోకి వచ్చింది.....
16. ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించిన తేది .....

జవాబులు

1. నల్ల చొక్కాలు 2. నీషే 3. హిట్లర్ 4. మెయిన్‌కాంఫ్ 5. రీచ్‌స్టాగ్ 6. ఇంగ్లాండు
7. 1939 8. నమీబియా 9. జింబాబ్వే 10. ముస్సోలిని 11. ఫాసియో, కడ్డీలకట్ట
12. స్పానిష్ అంతర్యుద్ధం. 13. పోలెండ్‌పై హిట్లర్ దాడి 14. మెయిజీ సంస్కరణలు
15. స్టాలిన్ 16. అక్టోబర్,24, 1945

జతపరచండి

1

1.	అఖిల ఆసియావాదం	( )	ఎ) హిట్లర్
2.	ముస్సోలినీ	( )	బి) జపాన్
3.	ఉడ్రోవిల్సన్	( )	సి) 14 సూత్రాలు
4.	రష్యాలో ప్రణాళికలు	( )	డి) ఇటలీ
5.	మెయిన్ కాంఫ్	( )	ఇ) స్టాలిన్

జవాబులు

1. బి 2. డి 3. సి 4. ఇ 5. ఎ

2.

1.	సుకర్నో	( )	ఎ) లాటిన్ అమెరికా
2.	మార్షల్	( )	బి) జింబాబ్వే
3.	రూజ్‌వెల్ట్	( )	సి) అమెరికా కార్యదర్శి
4.	సైమన్ బోలీవర్	( )	డి) న్యూడిల్ విధానం
5.	రాబర్ట్ ముగాబే	( )	ఇ) ఇండోనేషియా

జవాబులు

1. ఇ 2. సి 3. డి 4. ఎ 5. బి

3.

1.	పెర్ల్‌హార్బర్	( )	ఎ) సన్–యెట్–సెన్
2.	ఓపెన్ డోర్ పాలసీ విధానం	( )	బి) మెక్సికో విముక్తి
3.	కొమెన్‌టాంగ్ పార్టీ	( )	సి) అమెరికా ఓడరేవు
4.	ముస్తాఫా కెమల్ షాషా	( )	డి) అమెరికా
5.	ఫాదర్ హిడాల్గో, మోరిలీస్	( )	ఇ) టర్కీ

జవాబులు

1. సి 2. డి 3. ఎ 4. ఇ 5. బి